ప్రకాశం జిల్లా తేది:10.09.2022

ఆత్మహత్యలు వద్దు… నిండైన జీవితం ముద్దు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐ.పి.యస్ గారు

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహణ

సూసైడ్ ప్రివెన్షన్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ గారు

ఆత్మహత్యలు నివారించుటకు డాక్టర్స్, మానసిక నిపుణులు మరియు పోలీసులు ప్రతిజ్ఞ పూనాలని పిలుపునిచ్చిన జిల్లా ఎస్పీ గారు

ఆత్మహత్యల నివారణకు అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ గారు

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ రోజు రిమ్స్ హాస్పిటల్ ఆడిటోరియంలో జిల్లా పోలీసు శాఖ, ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ కొంత మంది ఆర్థిక సమస్యలతో సతమతమవ్వుతున్నామనో, పరీక్షలో తప్పామనో, కుటుంబ సమస్యలు, భార్యభర్తలు తగాదాల వలనో, ప్రేమ విఫలమైందనో, ఇలా అనేక కారణాల వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతుండటం మనం చూస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో యువత చిన్న చిన్నకారణాలకే ఆత్మహత్యలు చేసుకున్నసందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

క్షణికకాలంలో ఆత్మ హత్యా నిర్ణయాలు బంగారు భవిష్యత్ ను బుగ్గిపాలు చేస్తున్నాయని, సమస్యలు ఎదురైనప్పుడు మనో ధైర్యంతో ఎదుర్కోవాలనీ, ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడటం సబబు కాదని, ఏదైనా బతికి సాధించాలని, ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే తల్లిదండ్రులకు గాని, గురువులకు గాని, స్నేహితులకు చెప్పుకోవడం వలన మానసిక ఒత్తిడి నుండి బయటపడవచ్చునని అన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలంటే ఆత్మహత్యలను కూడా నివారించాలని, ఆంధ్రప్రదేశ్లో అలాగే ప్రకాశం జిల్లాలో సూసైడ్స్ ఎక్కువగానే ఉన్నాయని కావున సమాజంలో ఆత్మహత్యలు నివారించాల్సిన బాధ్యత మన డాక్టర్స్, మానసిక నిపుణులు మరియు పోలీసులపై ఎంతో ఉందని, ఆత్మహత్యలు నిలువరించడానికి మనమందరం ప్రతిజ్ఞ పూనాలని పిలుపునిచ్చారు.

అలాగే ప్రజలు వారి కుటుంబ సభ్యుల్లో ఎవరి ప్రవర్తనలోనైనా మార్పు వచ్చి ఎవరితో మాట్లాడకుండా కలత చెందుతూ ఉంటే వారితో తరచూ మాట్లాడుతూ మానసిక స్థైర్యాన్ని పెంపొందించాలన్నారు. ఎవరైనా మానసిక స్థైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు తెలిసినా స్థానిక పోలీసులకు లేదా వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చిన ఎడల వారికి ఒంగోలు రిమ్స్ లోని మానసిక వైద్య నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించడం జరుగుతుందన్నారు.

ప్రతి సచివాలయంలో ఉన్న మహిళా పోలీసులకు శిక్షణ ఇప్పించి వారి ద్వారా గ్రామాలలో ఆత్మహత్యలు నివారించేలా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, మహిళా పోలీసులు గ్రామాలలో దిగ్భ్రాంతి, నిరాశనిస్పృహలతో ఉండేవారిని గుర్తించి వారిలో మనోధైర్యం నింపేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు తెలిపారు.

GMC ప్రిన్సిపాల్ డా. పి.వి.సుధాకర్ గారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో 2030 నాటికి వాటిని 3వ వంతుకు తగ్గించాలన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు ప్రభుత్వాలు, సైకియాట్రిక్ సొసైటీలు మరియు పోలీసుల సహకారంతో ఈ అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 7-8 లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ప్రపంచంలో ప్రతి సంవత్సరం 15-29 మధ్య వయసుగల యువత మరణాల్లో ఆత్మహత్యలు నాలుగో ప్రధాన కారకంగా ఉందని కావున పోలీసులు, సైకియాట్రిస్టులు మరియు ప్రజలు సమిష్టిగా ఆత్మహత్య నివారణకు కృషి చేయాలని అన్నారు.

అనంతరం ఎస్పీ గారు సూసైడ్ ప్రివెన్షన్ పోస్టర్ ను ఆవిష్కరించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి రిమ్స్ హాస్పిటల్ నుండి చర్చి సెంటర్ వరకు చైతన్య ర్యాలీని జిల్లా ఎస్పీ గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పోలీసులు, సైకాలజిస్టులు, డాక్టర్స్, అధ్యాపకులు, మహిళా పోలీస్లు, స్థానిక యువత, కళాశాలల విద్యార్ధులు ఆత్మహత్యలకు వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ, ప్లకార్డులను చేతబట్టి ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్) యస్. శ్రీధర్ రావు, సైకాలజిస్టు ఆదిశేషమ్మ, రిమ్స్ Ass సూపరింటెండెంట్ బాలాజీ, DSB DSP బి.మరియ దాసు, ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ మల్లికార్జున రావు, ఒంగోలు టౌన్ సిఐలు, ఎస్సైలు మరియు తదితరాలు పాల్గొన్నారు.


ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం


ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం


ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం







ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం
ఆచరణతో నమ్మకాన్ని కలిగిద్దాం
WORLD SUICIDE PREVENTION DAY
LIFE IS TO LIVE - NOT TO LEAVE
INDIAN PSYCHIATRIC SOCIETY AP.
INDIAN MEDICAL ASSOCIATION & AP POLICE.


HOPE


WORLD SUICIDE PREVENTION DAY
LIFE IS TO LIVE - NOT TO LEAVE
INDIAN PSYCHIATRIC SOCIETY AP,
INDIAN MEDICAL ASSOCIATION & AP POLICE
HOPE
Live and Let Live




Speak Up,
Reach Out
Say NO to Suicide
Say YES to Life